# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 124 గుంటూరు, బుధవారం 14- 01 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్


తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


**చిత్తూరు, జనవరి 12 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజలకు భోగి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన స్వగ్రామం నారావారిపల్లిలో కుటుంబసభ్యులతో కలిసి ఆయన సంక్రాంతి సంబరాలు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. 'సంక్రాంతి ముగ్గులతో అలరారుతున్న తెలుగు లోగిళ్లలో భోగి పండుగ జరుపుకుంటున్న తెలుగు ప్రజలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. దేదీప్యమానంగా వెలిగే భోగి మంటలు మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను.ఆశావహ దృక్పథంతో సాగే మీ ఆలోచనలు సాకారం కావాలని... అందుకు మీకు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మీ జీవితం భోగభాగ్యాలతో తులతూగాలని కోరుకుంటూ, మరొక్కమారు అందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నా' అని పేర్కొన్నారు.

# పవన్ కల్యాణ్‌ను అభినందించిన

## ప్రధాని నరేంద్ర మోదీ..



**అమరావతి, జనవరి 13 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పురాతన జపనీస్ సమురాయ్ యుద్ధ కళ అయిన 'కెంజుట్సు' లో అధికారికంగా ప్రవేశం పొందిన విషయం తెలిసిందే. ఈ క్రీడలో ఉన్నతస్థాయిని సాధించినందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఒక ప్రజా ప్రతినిధిగా ఉంటూ మరోవైపు సినిమా కెరీర్ కొనసాగిస్తూ క్రమశిక్షణ, నిజాయితీతో మార్షల్ ఆర్ట్స్ అభ్యసించడం యువతకు స్ఫూర్తిదాయకమని ప్రధాని పేర్కొన్నారు. పవన్ సాధించిన విజయం ద్వారా వృత్తిపరమైన బాధ్యతలు కొత్త విషయాలు నేర్చుకునేందుకు అడ్డంకి కాదన్న బలమైన సందేశాన్ని యువతకు ఇచ్చారన్నారు. ఇంతటి కఠినమైన సంప్రదాయాన్ని అనుసరించడం ఆయన వ్యక్తిత్వాన్ని తెలియజేస్తోందని చెప్పుకొచ్చారు. ఫిట్‌నెస్ పట్ల తనకున్న క్రమశిక్షణ, నిబద్ధత ఎంతో మందికి ప్రేరణ ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పవన్ చేసే ప్రతి ప్రయత్నంలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు ప్రధాని మోదీ. ప్రధాని మోదీ ప్రశంసలపై పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. 'మోదీజీ పంపిన ఆత్మీయ అభినందన సందేశం నాకు గొప్ప గౌరవం. ప్రేమపూర్వకమైన మీ సందేశం నాకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుంది. యుద్ధకళలు శారీరక శ్రమ, ఏకాగ్రతతోపాటు ఒత్తిడిని తట్టుకునే శక్తినిస్తాయి. మీ నాయకత్వంలో బలమైన, దృఢమైన భారతదేశం నిర్మితమవుతుంది. స్వామి వివేకానంద ఆకాంక్షించిన బలమైన సమాజం ఆవిష్కృతమవుతుంది. ఈ అభినందన సందేశం పంపించిన నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.



# నిధులు పొందిన రాష్ట్రాల్లో ఏపీ మూడోది

**అమరావతి, జనవరి 13 క్రైమ్ కౌంటర్ న్యూస్)::** 15వ ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి రూ. 567 కోట్ల గ్రాంట్‌ను కేంద్రం విడుదల చేసిందని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇవి ఆఖరి విడత నిధులని ఆయన తెలిపారు. గత 19 నెలల్లో ఆరోగ్య రంగానికి 48 శాతం నిధులు తమ శాఖ వెచ్చించిందని వివరించారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఉన్నతాధికారులతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ వ్యయంపై మంత్రి సత్యకుమార్ సమీక్షించారు.అనంతరం మంత్రి

2 లో



రాష్ట్రాలకు సుప్రీం సీరియస్ వార్నింగ్..

## ఇకపై రాష్ట్రాలదే బాధ్యత!

**ఢిల్లీ, జనవరి 13 క్రైమ్ కౌంటర్ న్యూస్):** భారతదేశంలో వీధి కుక్కల దాడుల విషయంపై సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రాలు.. వీధి కుక్కల నివారణకు సరైన చర్యలు తీసుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపింది. కుక్కలు కరవడం వల్ల పిల్లలు, వృద్ధులు ఎలాంటి ప్రమాదానికి గురైనా, దానికి సంబంధించిన నష్ట పరిహారంరాష్ట్రాలే చెల్లించేలా ఆదేశిస్తామని హెచ్చరించింది ధర్మాసనం. ఇటీవల వీధి కుక్కల దాడులు విపరీతంగా పెరిగిపోవడం వల్ల ప్రజలు రేబిస్‌తో పాటు ఇతర ప్రమాదకర వ్యాధుల బారినపడుతున్నారు. ఈ విషయాన్ని సుప్రీం కోర్టు సుమోటోగా తీసుకొని విచారణ చేపట్టింది.
స్కూల్స్, హాస్పిటల్స్, బస్టాండ్స్, రైల్వే

2 లో

# నారావారిపల్లిలో అభివృద్ధి పండుగ..


## సీఎం చేతుల మీదుగా శంకుస్థాపనలు

**తిరుపతి, జనవరి 13 క్రైమ్ కౌంటర్ న్యూస్):** సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామం నారావారిపల్లిలో సీఎం చంద్రబాబు నాయుడు పలు ముఖ్యమైన ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. ముఖ్యంగా రంగంపేట-భీమవరం నుంచి లింగేశ్వరాలయానికి వెళ్లే తారురోడ్డును సీఎం ప్రారంభించారు. అలాగే చంద్రగిరి మండల ప్రజలకు సాగునీరు.. తిరుమల, తిరుపతికి తాగునీరు అందించేందుకు నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణ్ డ్యామ్‌కు కృష్ణా జలాలను తీసుకురావడానికి రూ. 126 కోట్లతో మూలపల్లి చెరువు వద్ద శంకుస్థాపన చేశారు. స్వర్ణ నారావారిపల్లి అభివృద్ధిలో భాగంగా అధునాతన సాంకేతికతను ఉపయోగించి 4.2 కోట్ల రూపాయలతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్‌ను సీఎం ప్రారంభించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ మోడల్ ప్లాంటేషన్, డ్రోన్‌ను ఉపయోగించి మందులు పిచికారీ చేయటాన్ని ప్రారంభించారు.



స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నూతన భవనానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఎస్వీ యూనివర్సిటీ, మహిళా యూనివర్సిటీ, రుయా ఆసుపత్రులకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు.సంక్రాంతి సంబరాల్లో సీఎం.. కాగా.. సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం నారావారిపల్లికి విచ్చేశారు. చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, కుమారుడు మంత్రి నారా లోకేశ్, కోడలు నారా బ్రాహ్మణి తదితర కుటుంబ సభ్యులు గ్రామస్థులతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన

2 లో



# అమానుషం..


## 2 వేల మంది మృతి

**జనవరి 13 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇరాన్‌తో సంక్షోభం వేళ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన ఆ దేశాన్ని టార్గెట్ చేస్తూ భారీగా సుంకాలను విధించేందుకు సిద్ధమయ్యారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే అన్ని దేశాలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు.ఇరాన్‌తో వాణిజ్యం చేసే ఏ దేశమైనా అమెరికాతో వ్యాపారం చేయాలంటే 25 శాతం టారిఫ్ చెల్లించాల్సి ఉంటుందని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని.. ఇదే తుది నిర్ణయమని తెలిపారు. ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలపై ఇరాన్ ప్రభుత్వం హింసాత్మకంగా వ్యవహరిస్తుందని ట్రంప్ ఆరోపించారు. ఇరాన్ చర్యలతో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని.. ఆ దేశాన్ని కట్టడి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని ప్రకటించారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రపంచ వాణిజ్య సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా చైనా, భారత్, యూఏఈ, టర్కీ వంటి దేశాలపై దీని ప్రభావం పడుతుందని అంటున్నారు.మరోవైపు ఇరాన్‌పై సైనిక చర్యలు తీసుకునే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని వైట్‌హౌస్ వెల్లడించింది. గగనతల దాడులు సహా అనేక ఆప్షన్లు తమ ముందున్నాయని వైట్‌హౌస్ ప్రెస్ కార్యదర్శి

2 లో

## కాకినాడ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం,

# 26 గుడిసెలు దగ్ధం



**జనవరి 13 క్రైమ్ కౌంటర్ న్యూస్):** కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం సార్లంకపల్లె గ్రామంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో 26 గిరిజన గుడిసెలు పూర్తిగా కాలి బూడిద య్యాయి. ప్రమాదం కారణంగా 33

2 లో

# ఎక్సైజ్ పాలసీలో మార్పులు..

## ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు

**అమరావతి, జనవరి 13 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ పాలసీలో రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక మార్పులు చేస్తూ నిర్ణయం తీసుకుంది. బార్ల యజమానులకు భారీ ఊరటనిస్తూ, గత కొన్నేళ్లుగా అమలులో ఉన్న అదనపు రిటైల్ ఎక్సైజ్ పన్నును ఏపీ ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను ఏపీ ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా మంగళవారం జారీ చేశారు.
ఈ నిర్ణయం బార్ల వ్యాపారులకు మేలు చేకూర్చనుంది. గత ప్రభుత్వ హయాంలో 2019 నవంబర్ నుంచి బార్లపై ప్రత్యేకంగా అదనపు రిటైల్

2 లో

## నారావారిపల్లిలో అభివృద్ధి పండుగ.. సీఎం చేతుల మీదుగా శంకుస్థాపనలు

వినోదాత్మక క్రీడలు, ముగ్గుల పోటీలు, రంగవల్లులు అందరినీ ఆకట్టుకున్నాయి.
సీఎం మనవడి ఆట..
ముగ్గుల పోటీలతో పాటు క్రీడా పోటీలను చంద్రబాబు దంపతులు ఆసక్తిగా తిలకించారు. పోటీలలో గెలుపొందిన చిన్నారులకు ఈ దంపతులు బహుమతులు అందజేశారు. నారావారిపల్లికి చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలు క్రీడల్లో పాల్గొన్నారు. ఒక్కో స్కూల్ పిల్లలతో వేరు వేరుగా గ్రూప్ ఫొటో తీసుకున్నారు చంద్రబాబు దంపతులు. అందరితో పాటు నారా, నందమూరి కుటుంబాలకు చెందిన పిల్లలు గ్రామీణ క్రీడల్లో పాల్గొన్నారు. వీరిలో గెలుపొందిన వారికి అందరితో పాటు బహుమతుల ప్రదానం చేశారు. చంద్రబాబు ఇంటి ముందర ఉన్న గ్రౌండ్లో పోటీలు నిర్వహించి.. బహుమతులు అందజేశారు. ముఖ్యంగా సీఎం మనవడు నారా దేవాన్ష్ తన స్నేహితులతో కలిసి వివిధ గ్రామీణ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని అందరినీ మురిపించాడు.

## నిధులు పొందిన రాష్ట్రాల్లో ఏపీ మూడోది: మంత్రి సత్యకుమార్

సత్యకుమార్ మాట్లాడుతూ.. మిగిలిన నిధుల విడుదల కోసం కేంద్ర ఆర్థిక శాఖతో తక్షణమే చర్చించాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. పూర్తి స్థాయిలో కేంద్ర సాయం సాధించాలని వారికి మంత్రి స్పష్టం చేశారు. ఈ కూటమి ప్రభుత్వ హయాంలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం పెరగడంపై కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వ కృషిని ఈ సందర్భంగా కేంద్రం గుర్తించిందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు పూర్తి స్థాయిలో పొందిన జాబితాలో ఆంధ్రప్రదేశ్ మూడో రాష్ట్రంగా ఉందన్నారు. దీనిపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్రాలకు సుప్రీం సీరియస్ వార్నింగ్.. ఇకపై రాష్ట్రాలదే బాధ్యత!

స్టేషన్స్, ఎయిర్ పోర్ట్స్ పరిసర ప్రాంతాల్లో ప్రజలు సంచరిస్తుంటారు. అలాంటి ప్రదేశాల్లో ఎక్కువగా వీధి కుక్కలు దాడులు చేస్తున్నాయని, వాటికి ప్రత్యేకంగా షెల్టర్లుఏర్పాటుచేసి అక్కడికి తొలగించాలని ఆదేశించింది. కాగా.. దేశంలో వీధి కుక్కలకు సంబంధించిన కేసును న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతా, ఎన్వీ.అంజరియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా జస్టిస్ విక్రమ్ నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు.
'కుక్కల వల్ల ఎవరికి నష్టం జరిగినా రాష్ట్రాలే బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించేలా ఆదేశిస్తాం. కుక్కలకు ఆహారం పెట్టేవారు వారి ఇంట్లోనే పెంచుకుని అక్కడే వాటికి తిండిపెట్టాలి. జంతు ప్రేమికులం అని చెప్పుకు తిరిగేవారు.. ఇటీవల ఓ తొమ్మిదేళ్ల బాలుడిపై కుక్కలు అతి దారుణంగా దాడిచేసినపుడు ఎందుకు బాధ్యత తీసుకోలేదు' అని ప్రశ్నించారు. వీధుల్లోని అన్ని కుక్కలను తొలగించాలని తామెప్పుడూ ఆదేశించలేదు. యానిమల్ బర్త్ రూల్ ప్రకారం.. ట్రీట్‌మెంట్‌కాని శునకాలను షెల్టర్లకు తరలించాలని తెలిపినట్లు సుప్రీం ధర్మాసనం తెలిపింది.

## అమానుషం..2 వేల మంది మృతి

కారోలిన్ లివిట్ తెలిపారు. దౌత్యమార్గం కూడా పూర్తిగా మూసివేయలేదని.. ట్రంప్ ప్రత్యేక ప్రతినిది స్టీవ్ విట్‌కాఫ్‌తో ఇరాన్ గోప్యంగా సంప్రదింపులు జరుపుతుందని వివరించారు. బహిరంగ ప్రకటనల్లో ఒకలా.. లోపల మరోలా ఇరాన్ వ్యవహరిస్తుందని ఆరోపించారు.

## బిజెపి పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జిగా మేకల హనుమంతరావు నియామకం..





క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరులో జరిగిన బిజెపి సంస్థాగత సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా సేవలందిస్తున్న మేకల హనుమంతరావు గారికి పెదకూరపాడు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.. పెదకూరపాడు నియోజకవర్గంలో పార్టీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం లో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు, పెదకూరపాడు నియోజకవర్గంలోని ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు, పెదకూరపాడు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి మేకల హనుమంతరావు గారు మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యకర్తల సహకారంతో ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు..

## ఎక్సైజ్ పాలసీలో మార్పులు.. ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు

ఎక్సైజ్ పన్నును విధించారు. దీంతో రిటైల్ షాపులతో పోలిస్తే బార్లలో మద్యం ధరలు ఎక్కువగా ఉండేవి. తాజా నిర్ణయంతో రిటైల్ షాపులు, బార్ల మధ్య ఒకే బ్రాండ్ మద్యానికి రెండు రకాల ధరలు ఉండవు. రెండింటిలోనూ ఒకే రకమైన ధర ఉ ంటుంది. అలాగే ఏపీఎస్‌బీసీఎల్ డిపోల నుంచి బార్లకు సరఫరా చేసే ఐఎంఎఫ్ఎల్ , ఫారిన్ లిక్కర్ పై అదనపు పన్నులు ఉండవు. ఈ నిర్ణయం జనవరి 13 నుంచే అమల్లోకి వస్తుందని అధికారులు వెల్లడించారు. మరోవైపు ఏపీ ప్రభుత్వం మద్యం ధరలను పెంచిన సంగతి తెలిసిందే. క్వార్టర్ బాటిల్ 99 రూపాయలు ఉన్నవి మినహా అన్ని రకాల మద్యం ధరలు పెంచారు. పరిమాణంతో సంబంధం లేకుండా పది రూపాయలు చొప్పున పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. అయితే బీరు, వైన్, రెడీ టు డ్రింక్ రేట్లను మాత్రం పెంచలేదు. అలాగే లిక్కర్ షాపుల యజమానులకు చెల్లించే రిటైల్ మార్జిన్‌ను కూడా ఏపీ ప్రభుత్వం ఒక శాతం మేరకు పెంచింది. బార్ లైసెన్స్‌దారులకు అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ తొలగించారు. ఏపీఎస్‌బీసీఎల్ డిపోల నుంచి బార్ల యజమానులు లిక్కర్ కొనుగోలుచేసేటప్పుడు అదనంగా ఈ ట్యాక్స్ విధించేవారు. అయితే ఈ ట్యాక్స్‌ను ప్రభుత్వం రద్దు చేయటంతో ఇకపై లిక్కర్ షాపు ఓనర్లు, బార్ల లైసెన్సుదారులు ఒకే ధరకు మద్యం కొనుగోలు చేయవచ్చు. మరోవైపు మున్సిపల్ కార్పొరేషన్ల వెలుపల 5 కిలోమీటర్ల పరిధిలో మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇలాంటి చోట్ల త్రీస్టార్ లేదా అంతకంటే ఎక్కువ హోటల్స్‌లలో మైక్రో బ్రూవరీలు ఏర్పాటు చేసుకోవచ్చు. మైక్రో బ్రూవరీ అంటే పెద్ద వాణిజ్య బ్రూవరీలతో పోలిస్తే చాలా తక్కువ పరిమాణంలో, అధిక నాణ్యత గల క్రాఫ్ట్ బీర్‌లను ఉత్పత్తి చేసే చిన్న బ్రూవరీ. వీటిని ఉత్పత్తి స్థలంలోనే వినియోగిస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ వెలుపల 3-స్టార్ లేదా అంతకంటే ఎక్కువ స్థాయి హోటళ్లలో మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వటంతో.. వ్యాపారవృద్ధికి అవకాశం ఉంది.

## కాకినాడ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం, 26 గుడిసెలు దగ్ధం బాధితులకు రూ. 25 వేల తక్షణ సాయం ప్రకటించిన సీఎం

కుటుంబాలు నిలువ నీడ కోల్పోయి నిరాశ్రయులయ్యాయి. అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ఈ కుటుంబాలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలాయి.ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. అధికారులతో మాట్లాడి బాధితులకు అన్ని విధాలుగా అండగా నిలవాలని ఆదేశించారు. తక్షణ సహాయంగా ప్రతి బాధిత కుటుంబానికి రూ.25,000 నగదు అందించాలని, ఇల్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ పక్కా గృహం మంజూరు చేయాలని స్పష్టం చేశారు. బాధితులకు తాత్కాలిక వసతి, ఆహారం అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు.సీఎం ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కాకినాడ ఎంపీ తంగళ్ల ఉదయ్ శ్రీనివాస్, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జి రెడ్డి గ్రామాన్ని సందర్శించారు. బాధితులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ సాయంపై భరోసా ఇచ్చారు.తహసీల్దార్ ఎస్వీ నరేశ్ మాట్లాడుతూ, 33 కుటుంబాలకు రూ.25 వేల చొప్పున నగదు పంపిణీ చేసినట్లు తెలిపారు. బాధితులందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం వారికి ఆహారం, ఇతర నిత్యావసరాలు అందించే పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు.!!

### పెద్దవడుగూరు, ఎస్సై ఆంజనేయులు



పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 13 రిపోర్టర్ సి. రాము : అనంతపురం జిల్లా పెద్దవడుగూరు, రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాలలో ఎక్కడైనా కోడిపందాలు, జూదాలు నిర్వహించిన పాల్గొన్న ప్రోత్సహించిన అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆంజనేయులు హెచ్చరించారు.జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు.రాబోవు సంక్రాంతి పండుగను సందర్భంగా ప్రజలకు కోడి పందాలు, టెంకాయ ఆట వంటి జూదల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కోడిపందాలు ఎక్కడైనా జరుగుతున్నట్టు తెలిస్తే అటువంటి వారిపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కోడిపందాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా మరియు శాంతియుతంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రైతులు పంట నమోదు చేసుకోవాలి: ఏవో వెంకటకృష్ణ




అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ నాగులపాడు, వేలమూరిపాడు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓ వెంకటకృష్ణ పాల్గొని మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు తీసుకోవలసిన చర్యలను గురించి రైతులకు వివరించారు. శనగలు బెట్ట నివారణ కొరకు పొటాషియం నైట్రేట్ ఎకరాకు ఒక కేజీ చొప్పున పిచికారి చేయాలని ఏవో వెంకటకృష్ణ తెలియజేశారు. రైతులందరూ తమ సాగు చేస్తున్న పంటకు నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు చాందిని, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల కలెక్టర్, ఎస్పీ లను కలిసిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మంగళవారం బాపట్లలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్ లను వారి చాంబర్ లలో కలిశారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గురించి, చేయవలసిన పనులు, వాటి నిధుల గురించి ఎమ్మెల్యే కొండయ్య కలెక్టర్ కు తెలియజేశారు. పాలనపరంగా జరుగుతున్న అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణ, లా అండ్ ఆర్డర్ పై ఎమ్మెల్యే కొండయ్య ఎస్పి ఉమామహేశ్వర్ తో సుదీర్ఘంగా చర్చించారు.

## పేకాట శిబిరం పై దాడి!



చిన్నగంజాం: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ పల్లెపాలెం గ్రామంలో పేకాట ఆడుతున్నారని సమాచారంతో ఎస్సై తన సిబ్బందితో కలిసి మంగళవారం దాడులు నిర్వహించారు. ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 2 వేల రూపాయల నగదు ను స్వాధీనం చేసుకున్నారు. రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. సంక్రాంతి పండగ సందర్భంగా ఎవరైనా పేకాట, కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించిన టిడిపి నాయకులు.!!






పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 13 రిపోర్టర్ సి. రాము :అనంతపురం జిల్లా పెద్దవడుగూరు గ్రామంలోని శివాలయం వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా టిడిపి నాయకులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు ద్వితీయ ప్రథమ బహుమతులను అందజేశారు. ఈ టిడిపి కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, అనంతరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు రాము పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ సి.రాము రిపోర్టర్,

## ఎమ్మెల్యే ప్రవీణ్ ఆదేశాలతో రోడ్లకి మరమ్మత్తులు




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో మండలాల నుండి గ్రామాలు కలిపే తారు రోడ్లకు చక్కగా మరమ్మతులు చేపడుతున్నారు పెదకూరపాడు గ్రామం నుండి రామాపురం వెళ్లే రోడ్డు బుచ్చిపాలెం వరకు అస్తవ్యస్తంగా తయారైన రోడ్డును చక్కగా మరమ్మతులు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు తొలగించారు మంగళవారం ప్రయాణికులు మీడియాతో మాట్లాడుతూ రోడ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి పెదకూరపాడు ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు

## ఎన్నారై భాను ప్రకాష్ కు పొంగల్ శుభాకాంక్షలు తెలిపిన క్రైమ్ కౌంటర్ కోటేశ్వరావు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరావు పెదకూరపాడు న్యూస్ :** ధర్మదాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధి, విద్య ప్రదాత ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి వివిధ రంగాల్లో ఆర్థిక చేయూత అందిస్తున్న దానకర్ణుడు మాగులూరి ఫౌండేషన్ అధినేత, ఎన్ఆర్ఐ టిడిపి సమన్వయకర్త మాగులూరి భాను ప్రకాష్ ను పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం హుస్సేనగరం గ్రామంలో భాను స్వగృహంలో కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు ఈ సందర్భంగా భాను ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు పొంగల్ శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి ఇంట్లో పండుగను సంతోషంగా జరుపుకోవాలని, భగవంతుని ఆశీస్సులు మనందరిపై ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు

## పెదకూరపాడు మండలంలో పట్టపగలే వీధిలైట్లు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలంలోని హుస్సేనగరం, గారపాడు, లగడపాడు గ్రామాలలో పట్టపగలే వీధిలైట్లు దర్శనమిస్తున్నాయి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు

## ప్రజలందరికీ మూడు రోజుల ముచ్చటైన పండగ సంక్రాంతి శుభాకాంక్షలు: సామ్రాజ్యం



**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్**

భోగ భాగ్యాల భోగి.. సుఖ సంతోషాల సంక్రాంతి.. కమ్మని వంటల కనుమ.. కలబోసి అందరి ఇంట ఆనందం వెల్లివిరియాలని బీసీవై పార్టీ ఇంచార్జ్ సామ్రాజ్యం ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ ఆమె సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. 'మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక మకర సంక్రాంతి' అని పేర్కొన్నారు. పండుగ సంబరాలతో తెలుగులోగిళ్లు శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఆమె చెప్పారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని సామ్రాజ్యం కోరారు.

# ప్రజావేదిక నందు విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసిన శాసనసభ్యులు.కన్నా





**సత్తెనపల్లి జనవరి 9.2026 క్రైమ్ కౌంటర్ స్టేట్ బ్యూరో చీఫ్. యం.రవి కాంత్**

సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు గురువార బీసీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థినీ లకు నోటు పుస్తకాలు పెన్నులు, దుప్పట్లు శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు. కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటూ క్రమశిక్షణతో కష్టపడి చదువుకొని భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని అన్నారు.జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,గురువులకు, గ్రామానికి,రాష్ట్రానికి మంచి పేరు తీసుకుని రావాలని చెప్పారు. పాఠశాల అభివృద్ధి చెందటానికి ప్రభుత్వం తరఫున అన్నివేళలా అందుబాటులో ఉంటామని తెలియజేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నర్సరావుపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు దరువురి నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో క్రమశిక్షణ అనేది విజయానికి పునాది ఇది సమయపాలన, నియమాలను పాటించడం, స్వీయ-నియంత్రణ మరియు లక్ష్యాలపై దృష్టి పెట్టడం వంటి వాటితో కూడి ఉంటుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వనరులు ఉన్నాయి పాఠాలు బోధించే మేధాశక్తి కలిగిన గురువులు ఉన్నారు. ఉపాధ్యాయులుచెప్పే పాఠాలను శ్రద్ధగా వింటూ విద్యార్థులు అంతా దేశ భవిష్యత్తుకు మార్గనిర్దేశకులు కావాలని అన్నారు. ముఖ్యంగా చదువుతోపాటు క్రీడారంగంలో విద్యార్థినిలు రాణించాలని తెలిపారు.విద్యార్థికి క్రమశిక్షణ, వినయం, జిజ్ఞాస, ధైర్యం ఉండాలి, వీరు తమ చదువును ఆనందిస్తూ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నరు

## ఐహెచ్ఆర్ఎఫ్ నేషనల్ వైస్ చైర్మన్ గా ఆర్ కె .కంబగిరి స్వామి ఎంపికైనందున ఘనంగా సన్మానించిన మాల సంఘాల జేఏసీ బృందం





**క్రైమ్ కౌంటర్ న్యూస్ : బనగానపల్లె** అంతర్జాతీయ మానవ హక్కుల నేషనల్ సంస్థ వైస్ చైర్మన్ గా ఎంపికైన నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల పట్టణానికి చెందిన ఆర్ కె .కంబగిరి స్వామి గారికి బనగానపల్లె మాల మహానాడు కార్యాలయంలో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు కంబగిరి స్వామికి పూలమాలలు శాలువాతో సత్కరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటంను బహుకరించారు ఈ సందర్భంగా మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ కంబగిరి స్వామి దళిత బహుజనుల హక్కుల కోసం పోరాటాల ఉద్యమాలు చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి కే శివుడు అంబాపురం పూల కంటే వెంకటేశు ముస్లిం మైనార్టీ హక్కుల సమితి నియోజకవర్గ అధ్యక్షులు రాజుల గౌస్ పీరా తదితర సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రయాణికులకు అమరావతి పోలీసు వారి సూచనలు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అమరావతి సిఐ అచ్చయ్య ఆధ్వర్యంలో అమరావతి బస్టాండ్ నందు దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఇంట్లో విలువైన వస్తువులు ఏవి ఉంచకూడదని మరియు పోలీస్ డిపార్ట్మెంట్ వారు అందించే ఎల్ హెచ్ ఎం ఎస్ (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం) ను అందరు కచ్చితంగా ఉపయోగించుకోవాలని అదేవిధంగా బైక్ మరియు ఇతర వాహనాల మీద దూర ప్రాంతాలకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకొని హెల్మెంట్ ధరించి వెళ్ళవలసిందిగా అమరావతి ఎస్ఐ కె. రాజశేఖర్ మంగళవారం తెలిపారు.

# రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మంత్రి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** అమరావతి మండలం కర్లపూడి లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి నారాయణ స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ . నిన్న ల్యాండ్ పూలింగ్ ప్రారంభానికి వెళ్లిన మంత్రి నీ రోడ్డు వేయాలని కోరిన రైతులురైతులు అడిగిన వెంటనే రోడ్డు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయించి కాంట్రాక్ట్ సంస్థకు పనులు అప్పగించిన మంత్రి నారాయణకర్లపూడి నుంచి అనంతవరం వెళ్ళే 2.9 కిమీ రోడ్డు పనులకు ఇవాళ శంకుస్థాపనవారం రోజుల్లోగా రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థకు మంత్రి ఆదేశాలు కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ జాన్ సైదా, అమరావతి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మంచినేని రాజా , జుగల్ కిషోర్, కార్యకర్తలు నాయకులు అభిమానులు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు ప్రచురిస్తూ ప్రజల మందనలు పొందుతున క్రైమ్ కౌంటర్ న్యూస్.




**పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 13 రిపోర్టర్ సి.రాము :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ ప్రజల మందనలు పొందుతున క్రైమ్ కౌంటర్ దినపత్రిక వార్తా కథనాలు రాస్తుందని పెద్దవడుగూరు టిడిపి మండల కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తోందన్నారు. సామాన్యులను ఆలోచింప చేసి ప్రజలను చైతన్య పరుస్తుందని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తున్న క్రైమ్ కౌంటర్ దిన పత్రిక పాత్ర ప్రశంసనీయమని సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని నిజాయితీతో వార్తలు ప్రచురించడం ద్వారా ప్రజల్లో విశ్వసనీయ తను సంపాదించు కుందని క్రైమ్ కౌంటర్ దినపత్రిక విడుదల చేసిన 2026 నూతన సంవత్సర క్రైమ్ కౌంటర్ న్యూస్ సంతోషకరమైన విషయమని, పత్రిక మరింత అభివృద్ధి చెందుతూ ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన వార్తలతో ముందుండాలని అన్నారు. అనంతరం నూతన సంవత్సరం మరియు బోగీ సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ సి రాము రిపోర్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మూడు పండగల శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

- తెలుగు ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంక్రాంతి శుభాకాంక్షలు
- తెలుగు వారందరికీ శుభాకాంక్షలు

**పర్చూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంస్కృతి--సంప్రదాయాల ప్రతీకే సంక్రాంతి మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, సొంత గ్రామాల పట్ల మనకున్న మమకారాన్ని ప్రతిబింబించే గొప్ప పండుగ సంక్రాంతి అని ఆయన పేర్కొన్నారు. తెలుగు జాతి ఐక్యతను, కుటుంబ బంధాలను మరింత బలపరిచే పండుగ ఇదని తెలిపారు. భోగి మంటలతో గ్రామీణ ప్రాంతాల్లో పండుగ శోభ భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, పైరు పచ్చల కళకళలతో గ్రామీణ ప్రాంతాలు సంక్రాంతి శోభతో కళకళలాడుతున్నాయని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ఆశావహ ఆలోచనలు సాకారం కావాలి దేదీప్యమానంగా వెలిగే భోగి మంటలు ప్రజలందరికీ కొత్త వెలుగులు, కొత్త ఆశలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నానని ఆయన అన్నారు. ఆశావహ దృక్పథంతో సాగే ప్రతి ఒక్కరి ఆలోచనలు సాకారం కావాలని, ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలని కోరారు. భోగభాగ్యాలతో తులతూగే ప్రతి కుటుంబం భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆనందోత్సాహాలతో, ఐకమత్యంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం భోగభాగ్యాలతో తులతూగుతూ, ఆరోగ్యం--ఆనందాలతో జీవించాలని, ఈ సంక్రాంతి పర్వదినం రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుభిక్షం, శాంతి, సమృద్ధిని నింపాలని ఆయన ప్రార్థించారు.



## పేకాట శిబిరంపై మెరుపు దాడి



**హనుమంతునిపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి** మండలంలోని కొండారెడ్డి గ్రామం నందు శివారు పొలాలలో పేకాట ఆడుతున్నారని సమాచారంతో ఎస్సై తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 20,400 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు ఎస్సై చెప్పారు. పండగ నేపథ్యంలో ఎవరైనా జూదం, కోడి పందాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## సంక్రాంతికి ముగ్గులు ఎందుకు వేస్తారు?.. ఈ సంప్రదాయం వెనుక ఉన్న రహస్యం ఏంటి?

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 13,**సంక్రాంతి పండుగకు ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేయడం అనాది సంప్రదాయం. పంటలు ఇంటికి చేరిన ఆనందంలో భూమాతకు కృతజ్ఞతగా, శుభాన్ని ఆహ్వానించేందుకు, పర్యావరణానికి మేలు చేసేందుకు ఈ ముగ్గులు వేస్తారు. హిందూ విశ్వాసం ప్రకారం ముగ్గులు వేస్తే ఇంటికి లక్ష్మీదేవి ప్రవేశిస్తుందని నమ్మకం. పూర్వం బియ్యం లేదా గోధుమ పిండితో ముగ్గులు వేయడం వల్ల చీమలు, పక్షులకు ఆహారం లభించి ప్రకృతి పరిరక్షణకు తోడ్పడేది. ముగ్గులు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా తరతరాలుగా కొనసాగుతున్నాయి. కొత్త శుభారంభానికి సూచికగానూ ఈ సంప్రదాయం పాటిస్తారు.

## కాలుదువ్వుతున్న పందెం కోళ్లు

**(క్రైమ్ కౌంటర్ న్యూస్):** అద్దంకి, జనవరి 13 : జిల్లాలో సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. షరామామూలుగానే కోడి పందేల నిర్వహణకు కొందరు సిద్ధమయ్యారు. జిల్లా సరిహద్దుల్లోనూ, మారుమూల ప్రాంతాలలో బరుల ఏర్పాటు చేయాలని చూస్తున్నారు. ఈ నేపథ్యంలో పందేల కట్టడిపై పోలీసులు ప్రత్యేక దృష్టిసారించారు. అయితే గతంలో చోటుచేకున్న పరిణామాలను బట్టి చూస్తే ఈఏడాది కట్టడి జరిగేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో అద్దంకి నియోజకవర్గంలో ఇష్టానుసారంగా కోడిపందేలు జరిగాయి. అదేపం?థను గతేడాది కూడా కొనసాగించారు. గతంలో మండలాలు, జిల్లాల సరిహద్దు ప్రాంతంలో ఎక్కువగా జరిగాయి. శివారు ప్రాంతాలు కావడంతో పోలీసులు కోడిపందేలు జరిగే ప్రదేశాలకు చేరుకునేసరికి పందెంరాయుళు ్ల గప్చు ప్గా వెళ్లిపోతున్నారు. దీనికితోడు పందెంరాయుళ్లు ఎక్కడికక్కడ గూఢచారులను ఏర్పాటు చేసుకుంటు న్నారు. ఆయా ప్రాంతాలకు వచ్చే దారుల వద్ద కాపాల ఉంచి పందెం వేస్తున్నారు. పోలీసులు, అనుమానా స్పద వ్యక్తులు తారసపడితే వెంటనే పందెంరాయుళ్లకు ఫోన్ ద్వారా సమాచారం అందేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గతంలో కోడిపందేలు జరిగిన ప్రాంతాలను పరిశీలిస్తే.. అద్దంకి, దర్శి, చీమకుర్తి, తాళ్ళూరు మండలాల సరిహద్దులో, ధేనువకొండ సమీపంలో తరచూ కోడిపందాలు జరిగేవి. మోదేపల్లి, కుంకుపాడు, కొటికలపూడి, రామాయపాలెం, ఉప్పలపాడు, కొత్తరెడ్డిపాలెం, చినకొత్తపల్లి, ధర్మవరం, బొమ్మనంపాడు, కొరిశపాడు మండలం తమ్మవరం, పమిడిపాడు, పంగులూరు మండలం రామకూరు, బల్లికురవ మండలం మల్లాయపాలెం, కొత్తూరు, కొప్పెరపాలెం, సంతమాగులూరు మండలం కొప్పరం, చవిటిపాలెం తదితర గ్రామాల్లోనూ గతంలో పెద్దఎత్తున బరులు నిర్వహించారు. గతేడాది సంతమాగులూరు, బల్లికురవ మండలాలలో రెండు, మూడు రోజులపాటు కోడిపందేలు జరిగాయి. ఈ రెండు మండలాల్లో జరిగే కోడిపందేలకు స్థానికుల కంటే పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పందెంరాయుళ్లు వస్తుంటారు. ఈ ఏడాది పేకాట శిబిరాలపై పోలీసులు డ్రోన్‌లతో నిఘాపెట్టి దాడులు చేస్తుండటం మంచి ఫలితాలు ఇస్తోంది. అదే ప్రయోగాన్ని కోడిపందేల స్థావరాలపై కూడా ఉపయోగించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో బరుల కట్టడి జరుగుతుందా? లేక ఏదో మారుమూల ప్రాంతాలలోనైనా పందేలు వేస్తారో? వేచిచూడాల్సి ఉంది.

## నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం హుండి లెక్కింపు.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.**పల్నాడు జిల్లా,దుర్గి మండలం నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు అమ్మవారి భక్తులు కానుకలు మరియు ముడుపులు హుండి నందు సమర్పించిన వాటిని దేవాలయం వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ యాగంటి వెంకటేశ్వర్లు మరియు కోటప్పకొండ దేవస్థానము సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ చంద్ర శేఖర్ పర్యవేక్షణలో దేవస్థానం సిబ్బంది మరియు భక్తులు లెక్కించగా 95 రోజులకు గాను అమ్మవారి హుండీ ఆదాయం రూ 39,46,887/-ఆదాయము వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కె.ఆదిశేష నాయుడు తెలిపారు.



**బల్లికురవ: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ప్రకాశం జిల్లాలో రోటవేటర్లు, ట్రాక్టర్ ట్రాలీల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు ముద్దాయిలను బల్లికురవలో మంగళవారం డి.ఎస్.పి లక్ష్మీనారాయణ పర్యవేక్షణ లో సిఐ వెంకట్రావు, ఎస్సై నాగరాజు లు పట్టుకున్నారు. పల్నాడు జిల్లాకు చెందిన బాల ఆంజనేయులు, నాగరాజు, వెంకటేశు, అంకమ్మరావులు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి 8 లక్షల గల విలువైన సొత్తు రికవరీ చేసినట్లు సిఐ వెంకట్రావు చెప్పారు. వీరు చెడు వ్యసనాలకు బానిసలై ఆదాయం రాకపోవటంతో గ్రూపులుగా ఏర్పడి రాత్రి సమయాల్లో గ్రామాల్లో తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలియజేశారు. దొంగిలించిన సొమ్మును అమ్ముకొని జల్సాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. వీరిపై మార్టూరు, అద్దంకి, సంతమాగులూరు పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు అయినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సమర్థవంతంగా విధులు నిర్వహించి దొంగలను పట్టుకున్న పోలీసు అధికారులను ఎస్పీ హర్షవర్ధన రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపిన కొమ్మాలపాటి శ్రీధర్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** తెలుగుదేశం పార్టీ పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పల్నాడు జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ మంగళవారం జిల్లా ప్రజలకు పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలియజేశారు అరిష్టాలను, కష్టాలను, చెడును దహింపజేసి సకల భాగ్యాలను పంచే ఈ భోగి ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాన్ని, సుఖ సంతోషాలని నింపాలని ఆయన ఆకాంక్షించారు

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.